News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :333 | ఖమ్మం | శుక్రవారం,జనవరి 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



### అయోధ్యపై వివక్ష ఎందుకు?..

# కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి

సీకే న్యూస్ హైదరాబాద్ :అయోధ్య ఆహ్వానాన్ని కాంగ్రెస్ తిరిస్క రించడం సరికాదు.. కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణి మరోసారి బయటపడిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు పాలిటిక్స్‌లో భాగంగానే కాంగ్రెస్ అయోధ్య ఆహ్వానాన్ని బహిష్కరిస్తుందని విమర్శిం చారు. జనవరి 22 కోసం దేశమంతా ఆతృతగా ఎదురుచూస్తోం దని.. దేశం మొత్తం అయోధ్య వైపు చూస్తుంటే..కాంగ్రెస్ తన వక్ర బుద్ధితో దూరంగా ఉండాలనుకుం టోందని ధ్వజమెత్తారు. హిందు వులకు సంబంధించిన ప్రతి అంశాన్ని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందనీ.. అయోధ్య కేసు విచారణ సమయంలో కాంగ్రెస్ వితండవాదం చేసిందని ఫైర్ అయ్యారు. అసలు రాముడు ఉన్నాడా అంటూ కోర్టులో వాదనలు వినిపించిం దని.. కాంగ్రెస్ ఇలానే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని -కిషన్ రెడ్డి అన్నారు.

# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడింది

- కాంగ్రెస్ దుష్ప్రచారం నమ్మి పనిచేసిన వారిని తిరస్కరించారు
- పనులకంటే ప్రచారంపై దృష్టిపెడితే గెలిచేవాళ్లం
- గిరిజనులకు ఎంతో చేశాం.. అయినా పూర్తి మద్దతివ్వలేదు
- పార్టీ శ్రేణులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు
- కేసీఆర్ వంటి గొప్ప నాయకుడు మనకున్నారు
- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సీకే న్యూస్ హైదరాబాద్ : నిత్యం అభివృద్ధి అంటూ పనులపై దృష్టిపెట్టడానికన్నా ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేవాళ్లమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నోటికొచ్చిన హామీలు ఇవ్వడంతోపాటు కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారాన్ని నమ్మిన ప్రజలు బాగా పనిచేసిన నాయకులను కూడా తిరస్కరించారని తెలిపారు. గురువారం తెలంగాణ భవన్‌లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో మాజీ మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, ఎంపీ మాలోతు కవిత, పార్టీ నేతలు సత్యవతి రాథోడ్, రావులచంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదంటున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు 29 లక్షల పింఛన్లను 46 లక్షలకు పెంచినట్లు తెలిపారు. దేశంలో అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలిచ్చింది తమ ప్రభుత్వమేనని, ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచినది సీఎం కేసీఆర్ అన్నారు. అయినా తాము చెప్పుకోలేదన్నారు. అందుకే కాంగ్రెస్ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని, పనులమీదకన్నా ప్రచారంపై దృష్టిపెట్టి

వివరాలు 2లో..

## ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం.. ఢిల్లీ సహా ఉత్తరాదిన ప్రకంపనలు

- హిందూకుష్ పర్వత ప్రాంతంలో 6.1 తీవ్రతతో భూకంపం
- 220 కిలో మీటర్ల లోతున భూకంప కేంద్రం గుర్తింపు
- ఢిల్లీ, రాజస్థాన్, జమ్ము, కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లో ప్రకంపనలు

వివరాలు 2లో..



## తెలంగాణలో గూగుల్ పెట్టుబడులు..

### సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చర్చలు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట భేటీ
- రాష్ట్రంలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి, వైస్ ప్రెసిడెంట్ మధ్య చర్చ
- నాణ్యమైన సేవలు అందించేందుకు తమ వద్ద సాంకేతికత ఉందన్న చంద్రశేఖర్
- గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా సాధ్యమయ్యే రహదారి భద్రతపై చర్చ

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్..

# 29న పోలింగ్

రెండు పదవులకు వేర్వేరుగా విడుదల

ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ

29న పోలింగ్.. అదే రోజున కౌంటింగ్

వివరాలు 2లో..



## 17 లోక్ సభ స్థానాల్లో గెలుపే మా లక్ష్యం

లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు మా వైపే చూస్తున్నారని వ్యాఖ్య

కేంద్రంలోనూ కాంగ్రెస్ గెలిస్తేనే తెలంగాణకు మరిన్ని నిధులు వస్తాయన్న పొన్నం

14 సీట్లు కచ్చితంగా గెలుస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా



సీకే న్యూస్ హైదరాబాద్ :రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని 17 స్థానాల్లో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి పట్టం గట్టిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లోనూ తమ పార్టీ వైపే చూస్తున్నారన్నారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే తెలంగాణకు మరిన్ని నిధులు వస్తాయన్నారు.

వివరాలు 2లో..

### వ్యూహం సినిమాపై ముగిసిన వాదనలు..

## తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

- ముగిసిన ఇరువైపుల వాదనలు
- కనీసం తెలంగాణలో విడుదలకు అవకాశమివ్వాలన్న సినీ నిర్మాత
- తీర్పును వెలువరించనున్న హైకోర్టు



సీకే న్యూస్ హైదరాబాద్ :రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన వ్యూహం సినిమా విడుదలపై దాఖలైన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ ముగిసింది. నేటితో ఇరువైపుల వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు... రేపు వెలువరిచనుంది. ఈ సినిమాలో చంద్రబాబు,

వివరాలు 2లో..

## వైసీపీ ఇన్చార్జిల మూడో జాబితా విడుదల...

# కేశినేని నానికి విజయవాడ బాధ్యతలు

వివిధ నియోజకవర్గాలకు ఇన్చార్జిలను మార్చుతున్న వైసీపీ

ఇప్పటికే రెండు జాబితాల విడుదల

నేడు మూడో జాబితాలో 6 ఎంపీ స్థానాలకు ఇన్చార్జిల నియామకం

15 ఎమ్మెల్యే స్థానాలకు ఇన్చార్జిల ప్రకటన



సీకే న్యూస్ హైదరాబాద్ :వైసీపీ అధినాయకత్వం రాష్ట్రంలోని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల ఇన్చార్జిలను మార్చుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇన్చార్జిల మార్పుపై రెండు జాబితాలు విడుదల చేసిన వైసీపీ... నేడు మూడో జాబితా విడుదల చేసింది. నిన్ననే సీఎం జగన్ ను కలిసి వైసీపీలో చేరడంపై ప్రకటన చేసిన ఎంపీ కేశినేని నానికి విజయవాడ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. కేశినేని నాని టీడీపీకి అధికారికంగా రాజీనామా చేసినట్టు ఇంకా నిర్ధారణ కాలేదు... పైగా ఆయన వైసీపీ కండువా కూడా కప్పుకోలేదు... అయినప్పటికీ వైసీపీ ఆయనను విజయవాడ ఇన్చార్జిగా ప్రకటించడం విశేషం. మంత్రి గుమ్మనూరు జయరాంను ఈసారి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. మంత్రి బొత్స సత్యనారాయణ అర్ధాంగి బొత్స ఝాన్సీని విశాఖ పార్లమెంటు ఇన్చార్జిగా ప్రకటించారు. విశాఖ స్థానం నుంచి బొత్స కుటుంబంలో ఒకరికి చాన్స్ ఇస్తారని చాలాకాలంగా ప్రచారంలో ఉంది. ఇవాళ మూడో జాబితా వచ్చిన నేపథ్యంలో ఆ ప్రచారమే నిజమైంది. ఇక, తిరుపతి ఎంపీ స్థానం నుంచి సిట్టింగ్ సభ్యుడు గురుమూర్తికి మరోసారి లోక్ సభ అవకాశం లేనట్టేనని చెప్పాలి. తిరుపతి ఎంపీ స్థానం ఇన్చార్జిగా కోనేటి ఆదిమూలం

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్..

## పేరు మార్పుపై కీలక వ్యాఖ్యలు చేసిన కడియం

- పేరులోంచి తెలంగాణను తొలగించడం వల్ల ప్రజలకు దూరమైందన్న భావన
- తిరిగి టీఆర్ఎస్‌గా మారడం ద్వారా ప్రజలకు దగ్గరయ్యే ఆలోచన
- కేటీఆర్‌కు సూచించిన కడియం శ్రీహరి
- మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం కూడా అదేనని వ్యాఖ్య
- కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచన




హైదరాబాద్ :జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని భావించి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చి తెలంగాణ అస్థిత్వాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ తిరిగి టీఆర్ఎస్‌గా మారబోతోందా? బీఆర్ఎస్ పేరుతో ఎన్నికల్లోకి వెళ్లి బొక్కబోర్లా పడిన పార్టీ తిరిగి పూర్వపేరుకు వెళ్లడం ద్వారా ప్రజలకు తిరిగి దగ్గరవ్వాలని భావిస్తోందా? ఆ పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి వ్యాఖ్యలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది.నిన్న తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో కడియం ఈ విషయానికి సంబంధించి వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. పార్టీలో తెలంగాణను తీసేసి భారత్‌ను చేర్చడం వల్ల బీఆర్ఎస్ తమది కాదన్న భావన ప్రజల్లోకి వెళ్లిందని, ఒకటిరెండు శాతంమంది ప్రజలు అలా భావించి దూరమై ఉంటారని భావిస్తున్నారు. వారిని తిరిగి ఆకర్షించాలంటే పార్టీ పేరును మార్చడం తప్ప మరోమార్గం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అంతేకాదు, ఎక్కువమంది కార్యకర్తలు కూడా అదే అభిప్రాయపడుతున్నట్టు కడియం చెప్పినట్టు సమాచారం. ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఏవైనా ఉంటే ఆ విషయాన్ని మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు విడిచిపెట్టాలని కూడా సూచించినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లి చర్చించాలని కడియం సూచించినట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్..

# 29న పోలింగ్

హైదరాబాద్ : రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. పోలింగ్ సైతం అదే పద్ధతిలో నిర్వహించనున్నట్టు పేర్కొంది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పాడి కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరి రాజీనామాతో ఈ రెండు స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. వీటికి వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించనుండటంతో ఈ రెండు పదవులు కాంగ్రెస్ వశమయ్యే అవకాశం ఉంది. మొత్తం 119 మంది ఎమ్మెల్యేలకు గాను కాంగ్రెస్ కు 64, బీఆర్ఎస్ కు 39, బీజేపీకి 8, ఎంఐఎంకు 7, సీపీఐకి 1 ఎమ్మెల్యే ఉన్నారు. రెండు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల మెజార్టీ సీట్లు కలిగిన కాంగ్రెస్ పార్టీ వశమవుతాయి. ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీల పదవీ కాలం నవంబర్ 30, 2027 వరకు ఉంటుంది. అసెంబ్లీ కార్యాలయం ఇవాళ నోటిఫికేషన్లు విడుదల చేయడంతో నామినేషన్ల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 19న పరిశీలన, 22వ తేదీలోపు ఉపసంహరణలకు గడువు విధించింది. 29వ తేదీన పోలింగ్ నిర్వహించి అదే రోజు కౌంటింగ్ చేసి విజేతను ప్రకటిస్తారు.

# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడింది

- మొదటి పేజి తరువాయి

ఉంటే తామే గెలిచే వాళ్లమని తెలిపారు. 'గిరిజనవర్గాలకు ఎంతో చేశాం.. సంక్షేమ పథకాలతోపాటు స్థానిక సంస్థల రిజర్వేషన్, పోడు భూముల పట్టాల పంపిణీ వంటివి చేపట్టాం. అయినా గిరిజనులు ఎక్కువగా ఉన్నచోట బీఆర్ఎసకు పూర్తి మద్దతు ఇవ్వలేదు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి క్షేత్రస్థాయి అంశాలను సమీక్షించుకుని ముందుకెళ్దామని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ప్రజలు బీఆర్ఎసను పూర్తిగా తిరస్కరించలేదన్న ఆయన మూడో వంతు (39) సీట్లు దక్కాయని, 14 స్థానాల్లో కేవలం 6వేల ఓట్ల తేడాతోనే ఓటమి చెందామన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు దాన్ని నెరవేర్చలేక గత ప్రభుత్వంలో అప్పులు, శ్వేతపత్రా నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, కేసీఆర్ వంటి గొప్ప నాయకుడు మనకున్నారన్నారు. మహబూబాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో మనం గెలుపు సాధిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**భవిష్యత్తులో బీఆర్ఎసకే అధికారం : హరీశ్**

'పోరాడి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ హయాంలో పురోభివృద్ధి సాధించింది. దురదృష్టవశాత్తు మనం ఓటమి చెందాం. ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే. భవిష్యత్తులో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ గ్లోబల్ ప్రచారంపై పార్టీ శ్రేణులు ప్రజల్లో చర్చ చేయాలని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తున్న సర్కారు తీరును ఎండగట్టాలని చెప్పారు. నిరుద్యోగ భృతిపై హామీ ఇవ్వలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీలు అమలు చేయడంలేదని జనం రివర్స్ అయ్యారని, ఇక్కడా ఆ పరిస్థితి వస్తుందన్నారు. నెలరోజుల తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్‌లో ఉంటారని, ఎవరికి సమస్య వచ్చినా అందరం బస్సు వేసుకొని మీ ముందుకు వస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటం బీఆర్ఎసతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అక్రమ కేసులను ఎదుర్కొనేందుకు పార్టీ జిల్లా కార్యాలయాల్లో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని,. కార్యకర్తలను కాపాడుకునేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని, అవసరమైతే వారి పిల్లలకూ సహకారం అందిస్తామని చెప్పారు.

## నిజంగా గ్రేట్.. అద్భుతం.. ఈ ఫొటో తీసేందుకు 6ఏళ్లు వెయిట్ చేశాడా..

ప్రముఖ ఇటాలియన్ ఫొటోగ్రాఫర్ ఒక అద్భుతమైన ఫొటో తీసి తన 6ఏళ్ల కలను సార్థకం చేసుకున్నాజు. ఈ ఫొటో లక్షల్లో లైక్‌లను అందుకోవడమే కాకుండా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ఆమోదం కూడా పొందింది. టురిన్ నగరానికి చెందిన వలేరియో మినాటో అనే ఫొటోగ్రాఫర్.. చంద్రుడి ఫొటోను విస్మయం చెందే విధంగా క్లిక్ చేశాడు. ఎత్తైన మోన్‌విసో గోపురం పై భాగంలో చంద్రుడు గొడుగును పోలి ఉండేలా కనిపిస్తోన్న ఈ ఫొటోను నాసా సత్కరించింది. తాను 2012 నుండి షూటింగ్ చేస్తున్నానని, మొదట టురిన్‌లో ఆ తరువాత చుట్టుపక్కల ప్రాంతాల్లో.. మొత్తం నగరాన్ని వివిధ పాయింట్లు, దూరాల నుండి వీక్షించేవాడినని వలేరియో మినాటో చెప్పాడు. 2017 నుండి మినాటో చంద్రుడిని సంగ్రహించే క్లిష్టమైన ప్రక్రియను అర్థం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. ఒక నిర్దిష్ట సమయంలో తాను మోన్‌విసో గోపురం ఖచ్చితంగా చంద్రుడు అసంపూర్ణం అయ్యే పాయింట్ కోసం వెతకడం ప్రారంభించాడు. ఎంత ప్రయత్నించినప్పటికీ తన కల నిజం కాలేదు. కానీ అతను తన ఆశను కోల్పోలేదు.

మినాటో అలా తన ప్రయత్నాలు కొనసాగిస్తుండగా.. ఫైనల్ గా 6 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 15వ తేదీన,



సాయంత్రం 7 గంటలకు అతని పట్టుదల ఫలించే సమయం వచ్చింది. ఆకాశం క్లియర్ అయింది. అతను ఎంతో కాలంగా ఊహించిన ఖచ్చితమైన స్థానానికి చంద్రుడు చేరుకున్నాడు. తన కెమెరా కూడా ఆ సమయంలో సిద్ధంగా ఉండటంతో, మినాటో ఆ క్షణాన్ని తన కెమెరాలో బంధించాడు. చంద్రుడు, బాసిలికా గోపురంతో సమలేఖనం చేసిన ఖచ్చితమైన క్షణాన్ని సంగ్రహించే టైమ్-లాప్స్ వీడియోను కూడా అతను పంచుకున్నాడు. ఈ క్లిప్‌కి 1.9 లక్షల లైక్‌లు కూడా వచ్చాయి. అలా పుట్టుకొచ్చిందే ఈ అందమైన ఫొటో. దీనికి ఇన్‌స్టాగ్రామ్‌లో 3.5 లక్షలకు పైగా లైక్‌లు వచ్చాయి.. ఈ ఫొటోకు ఆకర్షితులవుతోన్న నెటిజన్లు.. ఇది దశాబ్దం పాటు గుర్తుండిపోతుందని ప్రశంసించడం మొదలు పెట్టారు. అంతే కాదు డిసెంబర్ 15 సాయంత్రం 6.52 గంటలకు తీసిన ఈ ఫొటోను పది రోజుల తర్వాత నాసా.. క్రిస్మస్ 2023 సందర్భంగా "ఆస్ట్రానమీ పిక్చర్ ఆఫ్ ది డే"గా ఎంపిక చేసింది. ఆస్ట్రానమీ పిక్చర్ ఆఫ్ ది డే గా గుర్తించి ఫేస్‌బుక్‌లో ఈ ఫొటోను షేర్ చేసిన నాసా.. ఇలాంటి సింగిల్ షాట్‌లకు ప్లానింగ్ అవసరమని, అటువంటి అద్భుతమైన ట్రిపుల్-అలైన్‌మెంట్ వాస్తవానికి జరుగుతుందని గ్రహించడం మొదటి దశ అని చెప్పుకొచ్చింది. ఫొటోగ్రాఫ్ చేయడానికి ఉత్తమమైన స్థానాన్ని కనుగొనడం రెండవ దశ అయితే... సరిగ్గా సరైన సమయంలో అక్కడ ఉండటం... ఆకాశం స్పష్టంగా ఉన్నప్పుడు తీయడమనేది మూడో దశ అని.. ఇది నిజంగా చాలా కష్టతరమైనదని కొనియాడింది.

## వ్యూహం సినిమాపై ముగిసిన వాదనలు.. తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

పవన్ కల్యాణ్‌లను కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ నారా లోకేశ్ కోర్టుకు వెళ్లారు. దీంతో సీబీఎఫ్‌సీ జారీ చేసిన సర్టిఫికెట్‌ను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో సీబీఎఫ్‌సీ జారీ చేసిన సర్టిఫికెట్‌ను నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని సినిమా నిర్మాత హైకోర్టును కోరారు.
తమ సినిమా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలపై ప్రభావం చూపుతుందని భావిస్తే కనీసం తెలంగాణలో విడుదల చేయడానికి అవకాశం ఇవ్వాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే వ్యూహం సినిమా నిర్మాత న్యాయవాది విజ్ఞప్తిపై నారా లోకేశ్ తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం.. ఢిల్లీ సహా ఉత్తరాదిన ప్రకంపనలు

దేశ రాజధాని ఢిల్లీ... చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం భూప్రకంపనలు వచ్చాయి. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతతో మధ్యాహ్నం 2.40 గంటలకు భూకంపం వచ్చింది. దీంతో ఢిల్లీ-ఎన్సీఆర్‌తో పాటు ఉత్తరాదిన పలుచోట్ల భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. హిందూకుష్ పర్వత శ్రేణుల్లో 220 కిలో మీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఢిల్లీ-ఎన్సీఆర్, రాజస్థాన్, జమ్ము, కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోనూ భూమి కంపించిందిద

## వైసీపీ ఇన్చార్జిల మూడో జాబితా విడుదల... కేశినేని నానికి విజయవాడ బాధ్యతలు

- మొదటి పేజి తరువాయి

పేరును జాబితాలో పేర్కొన్నారు. ఏలూరు ఎంపీ స్థానం ఇన్చార్జిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను నియమించారు. సునీల్ కుమార్ యాదవ్ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు తనయుడు. శ్రీకాకుళం ఎంపీ నియోజకవర్గం ఇన్చార్జిగా పేరాడ తిలక్ ను నియమించారు. ఇక, అసెంబ్లీ నియోజకవర్గాల విషయానికొస్తే... మూడో జాబితాలో పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు మొండిచేయి చూపారు. పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గం కాగా, మూతిరేవుల సునీల్ కుమార్ ను ఇన్చార్జిగా పేర్కొన్నారు. ఎంఎస్ బాబు ఇటీవలే మీడియా ముందుకు వచ్చి తనకు ఈసారి టికెట్ వచ్చే అవకాశాల్లేవంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లోనే ఇన్చార్జిలను మార్చుతున్నారంటూ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు.
ఇక, మంత్రి జోగి రమేశ్ కు స్థాన చలనం కలిగింది. ఆయనను పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. ఆయన గత ఎన్నికల్లో పెడన నియోజకవర్గం నుంచి గెలుపొందారు.
కాగా, ఇవాళ మూడో జాబితాలో 6 ఎంపీ స్థానాలకు, 15 ఎమ్మెల్యే స్థానాలకు ఇన్చార్జిలను ప్రకటించారు.

## 17 లోక్ సభ స్థానాల్లో గెలుపే మా లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

రానున్న లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీలో చర్చించామన్నారు.

**14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుంది: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పదిహేడు లోక్ సభ స్థానాలకు 14 చోట్ల కచ్చితంగా గెలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని 3 లక్షలకు పైగా మెజార్టీతో గెలిపిస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీలో చర్చించినట్లు తెలిపారు. కాగా, అంతకుముందు లోక్ సభ స్థానాల సమన్వయకర్తలతో ఏఐసీసీ నేతలు సమావేశం నిర్వహించారు.

## తెలంగాణలో గూగుల్ పెట్టుబడులు..

హైదరాబాద్ :తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక.. హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమవుతున్నారు. తాజాగా టెక్నాలజీ మేజర్ గూగుల్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో గురువారం ( జనవరి11) సీఎం రేవంత్ రెడ్డి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేకర్ తోట భేటీ అయ్యారు.
విద్య, ఆరోగ్యం కోసం సమగ్ర డిజిటలైజేషన్ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్రంతో భాగస్వామ్యం కోసం సీఎం తో సమావేశమయ్యారు గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట.తెలంగాణలో ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ వివిధ రంగాల్లో పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని చంద్రశేఖర్ తోట చెప్పారు. హైదరాబాద్, తెలంగాణ వ్యాప్తంగా %+శీశీస్త్రశ్రీవ మీఖజూం, స్త్రశీశీస్త్రశ్రీవ ఋఖతీష్ట్ర% ప్లాట్ ఫారమ్‌లను ఉపయోగించి రహదారి భద్రత మెరుగు పర్చాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీరామ మాత్ర సేవా సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయం.

● నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసిన సండ్ర వెంకట వీరయ్య.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. పెనుబల్లి తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామ మాతృ సేవ సమితి నిర్వాహకులు ఎర్రగోర్ల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని సండ్ర వెంకట వీరయ్య వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సమాజానికి తమ వంతు సేవ అందించాలని తలంపు, సంకల్పంతో ప్రతి ఏడాది శ్రీరామ మాతృ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సేవా కార్యక్రమాలకు తమ అండ ఎల్లప్పుడూ ఉంటుందని నిర్వాహకులకు తెలిపి, శ్రీరామ మాతృసేవ సమితి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలను చేస్తున్న వారిని ప్రోత్సహిస్తు, చేయూత నిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపీపీ లక్కినిని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, తావు నాయక్, భూక్యా ప్రసాద్, గోవిందరావు, పెనుబల్లి ఫోటో స్టూడియో అద్యక్షులు వేముల నరసింహారావు, మందడపు అశోక్ తదితులున్నారు.

## సామాజిక సమత సంకల్ప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుండాల ఎంపీటీసీ.



సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 11, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, గుండాల సచివాలయ పరిధిలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమానికి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ ఫ్లెక్సీ మీద ఉన్న అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆ ఫ్లెక్సీ మీద సంతకాల సేకరణ జరిగింది , ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి , మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత, అణగారిన వర్గాల ఆశ జ్యోతి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి నాటికి నేటికి ఎప్పటికీ దేశానికి దిక్సూచి, ఆకాశమంత ఆయన ఔన్నత్యానికి, ఘన నివాళి ఈ మహా శిల్పం, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆది నారాయణ, గుండాల ఉపసర్పంచ్, తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గొల్ల నరసింహారావు, కాకాని సురేష్,, ముత్తి బోయిన రాము, సెక్రెటరీ వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ ఇతర సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం చొరవ చూపాలి.

● సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్కి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ తోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి చొరవ చూపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కి గురువారం (ఓసి సందర్శించిన సందర్భంగా) పీకే ఓసి ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా నాయకులు నా సర్ పాషా మాట్లాడుతూ యాజమాన్యంతో గుర్తింపు సంఘానికి జరిగే తొలి చర్చలలో ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలని కోరారు, వన్ టైం సెటిల్మెంట్ గా కాకుండా దీనికి కాలిక ప్రయోజనాల రీత్యా పర్మినెంట్ సర్క్యులర్ జారీ చేసే విధంగా చూడాలని కోరారు అలాగే ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి ఖాళీలతో సంబంధం లేకుండా డిటు సి, సిటుబి టైం బాండ్ ప్రమోషన్ అమలు చేయాలని, ఇతర ప్రమోషన్స్ కూడా టైం టు టైం ఇవ్వాలని, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు సత్తుపల్లి కొత్తగూడెం ఇల్లెందు ఆపరేటర్లు ఇతర ఉద్యోగులు గోదావరిఖని టిటిసి కి రిఫ్రెషర్ క్లాసులోకి వెళితే రాకపోకల ఓడి ఇవ్వాలని కోరారు, ఇన్సెంటివ్ రేట్లు పెంచి పునరుద్ధరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు మేకల ఈశ్వర్, జానకి ప్రసాద్, కోడి రెక్కల శ్రీనివాస్,ఎస్ గట్టయ్య,నయమత్ హుస్సేన్, మల్లికార్జున్, హుస్సేన్ ఖాన్, నరహరి, ప్రతాపరెడ్డి, మాతృ, కుత్బుద్దీన్, చిలుముల శ్రీనివాస్, ఎస్ టి ఆర్ నాయుడు, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశల పల్లకిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,
బూర్గంపహాడ్ మండలం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ వారితో పాటు మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ , మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మీరా బూర్గంపాడు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు పాషా, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు వాజిద్ రెహమాన్ షరీఫ్, అబ్దుల్లా (చేప) చోటే తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టి వాటి చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ నాట్యం చేశారు. హరిదాసు వేషంలో ఉన్న చిన్నారి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచాడు. మరొక పక్క భోగి మంటలు కూడా వేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ గారు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు వారి పండుగని ఈ పండుగ ఆంగ్ల సంవత్సరంలో మొదటి నెలలో వస్తుందని, హరిదాసుల పాటలు, డూడూ బసవన్నల ఆటలు ఆనందపరుస్తాయని, కొత్త ధాన్యం ఇంట చేరి రైతులు ఆనంద పడతారని, ఆర్థికంగా బలపడుతూ సంవత్సరమంతా మంచి జరగాలని కోరుకుంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య గారు, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత గారు, ప్రైమరీ ఇన్ చార్జెస్ రమాదేవి, ఆశాదేవి అలాగే ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ ఉమాదేవి గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

● ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జగదీశ్వర్

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 11:(సి కే న్యూస్ )
కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కొత్తపేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ మాజీ సర్పంచ్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి , అంజయ్య,శంకర్,ఉస్మాన్,రవీందర్ రెడ్డి ,జంగయ్య,సాయిలు, శ్రీధర్, కృష్ణ, సుధాకర్, యాదగిరి,




నేదునూరు శ్రీను , శ్రావణ్, మల్లయ్య, శ్రీకాంత్, మహేష్, గణేష్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...




సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11:మోట కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో .డిటిఎఫ్ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ మండల ప్రధాన కార్యదర్శి కట్ట ఎలందర్ రెడ్డి మాట్లాడుతూ...నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రాథమిక పాఠశాల లో అమలు చేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ (%ఖీూచీ%) ను రద్దు చేసి ఉపాధ్యాయులు స్వేచ్ఛ వాతావరణం లో భోదన చేసేవిధంగా చూడాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎం శ్యాంసుందర్ రెడ్డి, ఆలేరు మండల శాఖ బాధ్యులు నాగరాజు ,హెచ్ఎం సాగర్ రెడ్డి,మాధవ రెడ్డి , శ్రీనివాస్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇరవెండి భూ-భాధితుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం: ఎమ్మెల్యే పాయం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,బూర్గంపహాడ్ -ఇరవెండి పంచాయతీ పరిధిలో....గత కొన్నిరోజులుగా గ్రామస్థులు మరియు ఐటీసీ మధ్య జరుగుతున్న భూవివాదంపై స్థానిక గ్రామస్థులు, బాధితులు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని సంప్రదించగా....నేడు బాధితులను మరియు ఐటీసీ ప్రతినిధులను ఇరవెండి వేదికగా సమన్వయం చేస్తూ వెంటనే బాధితులకు అందజేయాల్సిన నష్టపరిహారం- ఇతరత్రా చెల్లించాలని అందుకనుగుణంగా ఐటీసీ యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు-బాధితులంతా కలిసి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ-పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి-కైపు శ్రీనివాస రెడ్డి-మోహన్ రెడ్డి-భజన ప్రసాద్-సెనగా కిషోర్-మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు-నాయకులు-యువజన కాంగ్రెస్- ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘ ప్రతినిధులు- కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్న దానధర్మ ట్రస్ట్ సేవలు-చైర్మన్ గంట రాధా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 11,మణుగూరు:
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో దానధర్మ ట్రస్ట్ సేవలు విస్తరిస్తున్నాయని చైర్మన్ గంట రాధా తెలిపారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అశ్వరావుపేట , రాజమండ్రి , విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో సీతంపేట గ్రామంలో చలికాలంలో గజగజ వణుకుతున్న బిచ్చగాళ్లు అనాధలు మరియు పేదలకు విస్తృతంగా దుప్పట్ల పంపిణీ చేసామని రాధ తెలిపారు ప్రజలకు సేవలు చేసేందుకు అవకాశం కల్పించిన పెద్దలకు దాతలకు మణుగూరు ప్రాంత ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## రూప స్కూల్లో ఉత్సాహంగా సంక్రాంతి సంబురాలు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిం చేలాగా భద్రాచలం పట్టణంలోని రూప స్కూల్ ఆవరణలో ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబురాల ను నిర్వహించారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పట్టణంలోని రూప స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు తెలుగు సంస్కృతి సంప్రదాయాలను అర్థమయ్యే రీతిలో సంక్రాంతి పండుగ ప్రత్యేకతను తెలియజేస్తూ పాఠశాల ఆవరణలో భోగి మంటలు తో పాటు రంగులతో ముగ్గులు హరిదాస్ కీర్తనలు చెరుకు గడలు తో పాటు ప్రత్యేకంగా హరిదాసు వేషధారణలో సంక్రాంతి యొక్క ప్రత్యేకతను తెలియజేసే విధంగా పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ముని కేశవ్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం లాంటి సంక్రాంతి పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రూప స్కూల్లో సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు విద్యతో పాటు మారుతున్న టెక్నాలజీ అందించడమే కాక మన సంస్కృతి సంప్రదాయాలను కూడా తెలియజేయాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొనగా సంప్రదాయ దుస్తులలో ఆటపాటలతో విద్యార్థులు కనువిందు చేశారు.

## సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలోనీ గోవులకు ట్రాక్టర్ గడ్డి దానం

● గోవుల కోసం ప్రతి అమావాస్యకు ఒక ట్రాక్టర్ గడ్డి దాత నవదుర్గ స్టీల్ కంపెనీ మేనేజర్ బలరాం ఇవ్వడం జరుగుతుంది



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 11:(సి కే న్యూస్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అభివృద్ధి కార్యకర్త 6 వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ వారి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శ్రీ కృష్ణ గోశాలలోనీ గోవులకోసం ఒక టాక్టర్ వరిగడ్డి లోడును నవదుర్గ స్టీల్ కంపెనీ మేనేజర్ బలరాం దానం చేయడం జరిగింది.దేవాలయం గోరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.

# నా రాజకీయ కోరిక సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయటం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





- టన్నెల్ రెండు వైపుల నుండి పనులు చేసి పూర్తి చేయాలి.
- నిత్య పర్యవేక్షణ తో అధికారులు పనులు పూర్తి చేయాలి.
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామం లో గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చే సీతారామ ప్రాజెక్ట్ పనులపై ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్ యొక్క పనులను పరిశీలించినారు.

ఈ సమావేశంలోతుమ్మల నాగేశ్వరరావు అధికారుల తో , విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోదావరి జలాలు 10 లక్షల ఎకరాలు ఇచ్చేందుకు తలపెట్టినది సీతారామ ప్రాజెక్ట్ ఇప్పటికే 7 వేలకోట్ల కు పైగా ఖర్చు జరిగింది అని టన్నెల్ రెండు వైపుల నుండి పనులు చేసి పూర్తి చేయాలి అని ఉత్తమమైన టెక్నాలజీని ఉపయోగించి పనులు పూర్తి చేస్తున్నారు, యాతలకుంట టన్నెల్ పూర్తి అయితే బెత్తుపల్లి,లంకా సాగర్ కు నీళ్లు అందుతాయి అని గండుగలు పల్లి లో నాలుగో పంప్ హౌస్ పనులు జరుగుతున్నాయి అని యాతాల కుంట టన్నెల్ ప్రధానమైంది నిత్య పర్యవేక్షణ తో అధికారులు పనులు పూర్తి చేయాలి అని సత్తుపల్లి నియోజక వర్గానికి సీతారామ ప్రాజెక్ట్ లో ప్రధానమైంది యతాల కుంట టన్నెల్ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి అని నాకు ఉన్న రాజకీయ కోరిక సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయటం అని ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి , ప్రభుత్వం లో ఏ చిన్న సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పనులకు ఆటంకం కలగకుండా చూస్తాను అని సీతారామ ప్రాజెక్ట్ జిల్లా ప్రజల ఆశా..ఆకాంక్ష అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుల్ల నరసింహారావు, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాన్ శెట్టి కురుమయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ



సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్: కొల్లాపూర్ మాజీ ఎంపీపీగాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి కొల్లాపూర్ మండలం మాచినేని పల్లి గ్రామానికి చెందిన మాన్ శెట్టి కురుమయ్య గురువారం అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి (మాజీ ఎంపీపీ) వారి ఇంటికి వెళ్ళి మాన్ శెట్టి కురుమయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు అనంతరం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేసారు

## వైద్యం అందించటం లో ఎటువంటి నిర్లక్ష్యం వద్దు.

- ప్రజలు ప్రాణాలు కాపాడటం మన భాధ్యత.
- నిత్యం ప్రభుత్వ హాస్పిటల్ లు పరిశీలిస్తుంటాను.
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో గురువారం ఎమ్మెల్యే మట్టా రాగమయి విచ్చేసి ఓ పి రూమ్, ఇన్ పేషంట్స్ రూమ్స్ %ఉ% పేషేంట్స్ ను, హాస్పిటల్ పరిశుభ్రత విధానాన్ని పరిశీలించారు.అనంతరం హాస్పిటల్ డాక్టర్స్, నర్స్ %ఉ% స్టాఫ్ సిబ్బంది యొక్క రికార్డ్స్ పరిశీలించినరు.

తెలంగాణ రాష్టం లో ప్రజలకు వైద్య సహాయం పూర్తి స్థాయి లో ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న నేపథ్యంలో అనారోగ్య కారణం గా వైద్య సహాయం కోసం వచ్చే వారికీ డాక్టర్స్ మరియు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి అని ప్రజలు ప్రాణాలు కాపాడటం మన భాద్యత అని అలసత్వం మానుకోండి తక్షణ వైద్య సహాయం చెయ్యండి అని సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్ ను నిత్యం పర్యవేక్షిస్తూ వుంటాను అని ఎమ్మెల్యే అన్నారు.

## విద్యార్థులకు సంక్రాంతి. ముగ్గుల పోటీలు



సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 11 :చేగుంట మండల్ చిన్న శివనూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా పాఠశాలకు సంక్రాంతి సెలవుల చివరి రోజున. విద్యార్థివిద్యార్థులకు ముగ్గుల పోటీలు పతా%శీ%గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు,వీటిలో. పాల్గొన్న వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ. ప్రభాకర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటశాల బృందం రాములు, శశిదర్ రెడ్డి, రవి%శీ%దర్,అనంత శర్మ, జగన్ లాల్,రాజశేఖర్. రెడ్డి,సౌమ్య పాల్గొన్నారు

## పొలంపల్లి పాఠశాలలో అడ్వాన్స్ గా సంక్రాంతి ఉత్సవాలు.ఘనంగా



సి కె న్యూస్ :చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 11 :చేగుంట మండల్ పొలంపల్లి ప్రాథమిక పాఠశాల ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి ఉత్సాహాన్ని పంచుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. రైతులు పంటపొలాలలో నాటు వేసి పంటలు బాగా పండాలని పూర్వం నుండి ఈ పండుగ జరుపుకుంటున్నారని తెలియజేశారు. గ్రామాలలో చిన్నపిల్లలు బొమ్మరిల్లు కట్టి ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దుకుంటారని పేర్కొన్నారు. గాలిపటాలు కూడా ఎగురవేసి పిల్లలు సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకుంటారని తెలియజేశారు.

ఈ పండుగ సందర్భంగా గంగిరెద్దులవారు మరియు హరిదాసు కీర్తనలు గ్రామాలలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచేలా ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా పిల్లలు గాలిపటాలు ఎగిరేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సుమలత మరియు భాగ్యమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) కూసుమంచి మండల కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లుగా దేవరకొండ.రవికిరణ్,పరుచూరి.కృష్ణారావు



సి కె న్యూస్ :కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన పదవ మండల మహాసభలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కార్యదర్శి మండవ నర్సయ్య తెలియజేశారు.

అధ్యక్షులు దేవరకొండ.రవి కిరణ్ ,ప్రధాన కార్యదర్శి పరుచూరి.కృష్ణారావు ఉపాధ్యక్షులుగా టి.విజయలక్ష్మి ,ఎస్.శ్రీనివాసరాజు కోశాధికారిగా పి.కృష్ణ కార్యదర్శులుగా బి. బాబురావు,ఎన్ .నరసింహారావు ,ఈ. విజయలక్ష్మి ,ఎల్ .వీరబాబు,ఎస్. కే. జమీల్ పాషా,కే.రమేష్ మరియు మండల ఆడిటర్ గా ఎం.శ్రీనివాసరావు గార్లను ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ రాబోయే సంవత్సర కాలంలో ప్రభుత్వ విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తారని తెలిపారు. ఎన్నికల అధికారిగా తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు బి.కేశ్య గారు వ్యవహరించారు. మండలంలోని ఉపాధ్యాయులు 70 మంది పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

- విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.

పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల లో సంక్రాతి పండుగ సందర్భంగా పాఠశాల లో జరిగిన క్రీడాల పోటిల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి బహుమతులు అందించినరు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ రేపటి రోజు బంగారు భవిష్యత్ లా ఉండాలి అంటే చిన్ననాటి నుండే చాలా కష్ట పడి చదవాలి అని తెలిపారు..

టేకులపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినంధించినరు.

ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూనివర్సల్లో ఘనంగా సంక్రాతి సంబరాలు







తల్లాడ, జనవరి,11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:మండల కేంద్రంలో ని యూనివర్సల్ విద్యాలయంలో సంక్రాతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహిచారు. సంక్రాతి సందర్భంగా నేడు నుండి పాఠశాలకు సెలవు ఉన్నందున స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో విద్యార్థులకు ముగ్గుల పొట్టిలు నిర్వహిచారు... తెలుగు సాంప్రదాయ ప్రకారం ముగ్గులు వేసి మన రాష్ట్ర కీర్తిని విద్యార్థులు పెంపోందిచారు. ఈ ముగ్గుల పోట్టిలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కాష్ ప్రైజ్ లతో సన్మానిచారు. ఈ కార్యక్రమం లో జడ్జిలుగా టి కె మరీ సోఫియా, సమతా, నగేష్, జెస్సిలు బాధ్యతలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోర్డినేటర్ మోహన్, వై అరుణ, నాగమణి, రోహిణి,మనీషా, రమేష్, కృష్ణవేణి, మణి, లావణ్య, బీజాన్బి, జాన్సీ, సమీమ్, తతితరలు ఉన్నారు

## లయన్స్ క్లబ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదకు నిత్యవసర సరుకులు అందజేత



సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 11:గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కర్నాటి చిలుకల రంగయ్య కు నలుగురు కుమారులు వీరిలో రవి, ధనుంజయలు దివ్యాంగులు. వీరితోపాటు అదే కుటుంబానికి చెందిన వీరి బాబాయి హనుమంతు కూడా పుట్టుగుడ్డి వీరందరిని రవి, ధనుంజయల తల్లి కంటికి రెప్పలా చూసుకుంటూ సాకుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వీరి బతుకు తెరువు కష్టంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవా ట్రస్ట్ స్పందించి లయన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం పదివేల రూపాయలు విలువ గలిగిన నిత్యవసర సరుకులను గురువారం గట్టుప్పల్ లో వారి కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ ఆ కుటుంబ సభ్యులను చూసిన తర్వాత చాలా బాధ కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికి తమ సంస్థ నుంచి సహాయం చేసినందుకు తనకు ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. భవిష్యత్తులో వీరి కుటుంబానికి తమ సేవా ట్రస్ట్ నుండి మరింత సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ జగన్నాథ్, ఉపాధ్యక్షులు అక్తర్ పాషా, డీసీ సభ్యులు గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, కాసుల వెంకటేష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ఒడ్డే ఓటన్న జయంతి వేడకలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం జిల్లా కలెక్టరేట్ నందు ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు, అర్.డి.ఓ రవీంద్రనాథ్, డి.బి.సి.డి.ఓ.ఇ ఇందిరా అధ్వర్యంలో వడ్డే ఒటన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఒడ్డె ఓటన్న జయంతి వేడుకలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది అట్టి నిర్ణయంలో భాగంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ యంత్రాంగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు,యూత్ జిల్లా అద్యక్షులు బొడస్ కనక రాజు,వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి తేపేర్ల దుర్గారావు,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండికోట రవీందర్,గుర్రం శ్రీనివాస్,పెనుగొండ సాంబశివరావు, డైరెక్టర్ కుంచపు కాశి,కుమారస్వామి,పల్లపు సాయి రామ్,ముద్దంగుల వెంకటేశ్వర్లు,తదితర ప్రజా ప్రతినిదులు,అధికారులు పాల్గొన్నారు.

# శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దుద్దిల్ల శ్రీను బాబు

**సీ కే న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 11:**
ఈరోజు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించడానికి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపి టోర్నమెంట్ ని ప్రారంభించారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయని యువత క్రీడలు,సేవ కార్యక్రమాల్లో ముందుండాలని గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని చక్కని ఆట తీరును కనబరచాలన్నారు.
క్రికెట్ టోర్నీ విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి తరం యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు



## అన్నారుగూడెంకు చేరుకున్న అయోధ్యరాముని శోభాయాత్ర

• యాత్రలో పాల్గొన్న సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు



**తల్లాడ, జనవరి,11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను ఇటీవల మండలంలో ఇంటింటికి పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అక్షింతలు పంపిణీలో భాగంగా ప్రతి ఇల్లు ఆశీర్వదించబడాలనే ఉద్దేశంతో నిజమాబాద్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థస్వామి, శ్రీ శివరామకృష్ణ తపోవనం చేపట్టిన శోభాయాత్ర గురువారం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ రాములోరి పాటలను ఆలపిస్తూ ఆశీర్వాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారితో పాటు శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రాములోరి అక్షింతలు ప్రతి ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఆ ఇల్లు ఆశీర్వదించబడాలనే ఉద్దేశంతో తాను నిజామాబాద్ నుండి అయోధ్యకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామస్తులు పులి అనంతరామయ్య, పులి వెంకటేశ్వర్లు, కోసూరు వేలాద్రి, గోవిందు మురళి, పులి రాజేష్, తోట వెంకటేశ్వరరావు, చిన్న కోటేశ్వరరావు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పొన్నం కృష్ణయ్య, యల్లంకి వెంకటేశ్వర్లు



**తల్లాడ, జనవరి,11, సీకే న్యూస్ ప్రతినిధి : విజయ్** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చిన్నారిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆశీర్వదించారు. ముక్కపాటి పుల్లయ్య, రాజమ్మ దంపతుల మనువడు కొమ్మినేని మానస, నాగబాబు దంపతుల కుమారుడు మహి ఆనంద్ చౌదరి పుట్టినరోజు వేడుకలను గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, యల్లంకి వెంకటేశ్వర్లు హాజరై చిన్నారికి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గినేని గోపయ్య, గుమ్మా వలరాజు, తదితరులు ఉన్నారు.

## శాంతినికేతన్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల , గాలిపటం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ పాలకొల్లు శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలు ముందుగానే విద్యార్థిని విద్యార్థులతో జరుపుకోవడం చాలా సంతోషాన్నిస్తుందని కరస్పాండెంట్ శ్రీనివాసరావు అన్నారు. విద్యతోపాటు ఇలాంటి పోటీలు నిర్వహించడం పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని మనోధైర్యాన్ని పెంపొందిస్తుందని ప్రిన్సిపల్ అనిల్ అన్నారు. ఈ సంక్రాంతి విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో గడపాలని అధ్యాపకులు విష్ణు మరియు స్రవంతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బేగం మృతి పట్ల నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ, జనవరి,11 సీకే న్యూస్ ప్రతినిధి : విజయ్:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన షేక్. బేగం గురువారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. బేగం గతంలో ముఠామేస్త్రిగా అందరితో కలివిడిగా ఉన్నారని, ఆమె మృతి బాధాకరం అన్నారు. నివాళులర్పించిన వారిలో అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గౌడ్ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, స్థానికులు ఉద్దండు సాహెబ్, ఆలీషా తదితరులు ఉన్నారు.

## అమ్మఒడి శంకర్ మరణం తీరని లోటు




**సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11:** అనాథల, మానసిక వికలాంగుల ఆశ్రమం "అమ్మ ఒడి" , వ్యవస్థాపకులు, మరియు నిర్వాహకులు జెల్లా శంకర్ మరణం తీరని లోటని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. చౌటుప్పల్ కు చెందిన జెల్లా శంకర్ గత పది సంవత్సరాల క్రితం ఆలేరు లో అనాథల, మానసిక వికలాంగుల కొరకు "అమ్మఒడి" ఆశ్రమం నెలకొల్పి, సేవలందించిన గొప్ప సేవాతత్పరుడని ఆయన అన్నారు. గురువారం చౌటుప్పల్ లో శంకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కొడారి వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా, ఎంతో శ్రమకోర్చి ఆశ్రమం నిర్వహించిన శంకర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన శంకర్ 2009 నుండి 2014 వరకు "ప్రత్యేక తెలంగాణ ఉద్యమం" లో క్రియాశీలకంగా పాల్గొని, కోర్టు కేసులు తిరిగి జైలుశిక్ష అనుభవించాడని ఆయన అన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా జెల్లా శంకర్ కుటుంబానికి 250 గజాల ఖాళీ స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. గత దశాబ్దం క్రితం ఆలేరు లో అమ్మఒడి ఆశ్రమం ను ఏర్పాటు చేసి, ఆ తరువాత పెద్ద కందుకూరు లో,ఆ తరువాత వంగపల్లి లో నిర్వహిస్తూ, సుమారు ముప్పై మంది అనాథలకు , మానసిక వికలాంగులకు నిస్వార్థంగా సేవలందించిన జెల్లా శంకర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా తన ఆరోగ్యం గురించి సరిగా పట్టించుకోకపోడంతో, ఈ నెల 10న (బుధవారం రాత్రి) ఆశ్రమ నిర్వాహకుడు మరణించడంతో, ఆశ్రమం పెద్దదిక్కు కోల్పోయిందని, ఆశ్రమ వాసుల్లో విషాదచాయలు అలుముకున్నాయని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఆశ్రమం లోని అనాథలను, మానసిక వికలాంగులను ఇతర ఆశ్రమం లోనికి చేర్చి, ఆదుకోవాలని ఆయన కోరారు. గురువారం చౌటుప్పల్ లో జెల్లా శంకర్ అంతిమయాత్రలో నాయకులు ఉప్పు కృష్ణ, మచ్చ ఉపేందర్,ఇంజ పద్మ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.





ఆత్మీయ మిత్రుడు, వంగపల్లి లోని అమ్మఒడి అనాదాశ్రమ నిర్వాహకులు, శ్రీ జెల్లా శంకర్ గారు

## ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల అధ్యక్షుడుగా బైరపాక సురేష్ ఎన్నిక..



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11 :** ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం ఆలేరులో నూతన మండల కమిటీ సమావేశం గురువారం స్థానిక కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంగి స్వామి మాదిగ అధ్యక్షతన కాగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడారు.మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తూ జాప్యం చేయడం సరికాదన్నారు.జిల్లావ్యాప్తంగా మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.మండల నూతన కమిటీలో ఎన్నికలో భాగంగా ఎన్నుకోబడ్డ వారు మండల అధ్యక్షులుగా బైరపాక సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కంతి బాలరాజు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కందుల స్వామి మాదిగ, అధికార ప్రతినిధిగా దత్తారపు నరేష్ మాదిగ,కార్యదర్శిగా సుంచు రాములు, కందుల స్వామి మాదిగ, సహాయకార్యదర్శిగా బోగారం మురళి మాదిగ, యువసేన ఇంచార్జ్గా ముద్దెపాక కృష్ణ మాదిగ తదితరులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు మాదిగ, జిల్లా ప్రధానకార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాదిగ ,నాయకులు ముద్దెపాక రత్నాకర్ మాదిగ,ముద్దెపాక శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రిషి మెమేరీయల్ స్కూల్లో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు



**సి.కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 11**
ఈరోజు చేగుంట పట్టణంలో రిషి మెమోరియల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మరియు పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట గ్రామ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ,రావడం జరిగింది.
ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు సర్పంచ్ గారి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది .ఈ పోటీలో చేగుంట పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థినిలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాల్గొనడం జరిగింది.
మొదటి విజేత హరిణి, ఆశ్లేష (గీతా స్కూల్)
రెండవ విజేత వైష్ణవి ,పల్లవి (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల)
మూడవ విజేత ,హర్షిత ,కావ్య
రిషి మెమోరియల్ స్కూల్.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సత్యనారాయణ, చైర్పర్సన్ సుష్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగుంట గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మొదటి రెండవ మూడవ విజేతలు అనేది ఆటలో కచ్చితంగా ఉంటారు కాబట్టి అందరూ కష్టపడి ఎంతో సంతోషంగా తెలుగు రాష్ట్రాల్లో అయినటువంటి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరుపుకుంటారు.అందులో భాగంగా రిషి మెమోరియల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా రంగోలి కాంపిటీషన్లో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన......ఆలేరు పట్టణ పద్మశాలి నాయకులు

**జనాభా ప్రాతిపదికన పద్మశాలిలకు రాజకీయరంగంలో వాటా కల్పించాలి....**

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11**
ఆలేరు పట్టణ పద్మశాలి సంఘ కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట లోని తన నివాసంలో ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.గురువారం ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు చేనేత కుటుంబ స్థితిగతుల గురించి చర్చించి వారికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలని కోరడం జరిగిందన్నారు.త్రీఫ్ట్,చేనేత మిత్ర వంటి ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ చేనేత వృత్తి ద్వారా జీవనం కొనసాగిస్తున్న ప్రతి ఒక్క చేనేత కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని,ఐదు లక్షల చేనేత కార్మిక భీమా ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు.. ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన పద్మశాలీలలో రాజకీయ చైతన్యం తీసుకురావడానికి పార్టీకి సంబంధించిన పదవులలో,ప్రజా పాలనలో జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు.పద్మశాలి సమస్యల పైన ప్రభుత్వ విప్,బీర్ల అయిలయ్యకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ పద్మశాలి కాంగ్రెస్ నాయకులు కందగట్ల నిర్మలనరేందర్ , రచ్చ హనుమంతు,రచ్చ దత్తు, ద్వారపు శివశంకర్,చిక్క శ్రవణ్ కుమార్,దూడం మధు,రాపల్లి విక్రమ్,మెరుగు శ్రీధర్, బొంతపల్లి మధు,కొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# కల్పవృక్ష నారసింహస్వామిని దర్శించుకుని ముడుపులు కడుతున్న భక్తులు.....

- కోరిన కోర్కెలు నెరవేరడంతో కల్పవృక్ష నరసింహుని దర్శనం కోసంవచ్చామంటున్న జనం...
- ఇక్కడ ఉన్న నరసింహ స్వామి పిలిస్తే పలుకుతాడని భక్తులనమ్మకం...
- దేశ నలుమూలల నుండి దర్శనం కొరకు పోటెత్తుతున్న భక్తులు......



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,** భద్రాద్రి దివ్య క్షేత్రంలో కొలువై ఉన్న కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్ష నారసింహసాల గ్రామ మూర్తికి ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ ముడుపులు కట్టుకుంటే కోరిన కోర్కెలు నెరవేరతాయనే విశ్వాసంతో వివిధ ప్రాంతాల నుండి ఎంతోమంది భక్తులు రావడంతో కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం ప్రతినిత్యం భక్తులతో కిట కిటలాడుతుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు సంతానం కొరకు బాధ పడుతున్న ఎంతో మంది నృసింహ రక్ష కట్టుకొని స్వామి వారికి ముడుపులు కట్టడం జరుగుతున్నదని అన్నారు గురువారం అమావాస్య ను పురస్కరించుకొని వందల మంది ముడుపులు కట్టుకున్నారని అన్నారు. అంతేకాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తుల రాకతో సందడిగా మారిందని ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ కృష్ణచైతన్య స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ కల్పవృక్షం అంటేనే కోరిన కోర్కెలు తీర్చేదని, అటువంటి కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తిని సాక్షాత్తు 750 సంవత్సరాల క్రితం ఆ లక్ష్మీ నారసింహుడే తమ పూర్వీకులకు అందించాడని, నాటినుండి నేటి వరకు ఎన్నో విశేష పూజలు అందుకుంటున్న ఈ మహిమాన్విత సాలగ్రామ మూర్తి దర్శనాన్ని ప్రతి ఒక్కరికి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ప్రతినిత్యం భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఆశ్రమం ఏర్పాటు చేశామని, సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్పవృక్ష నారసింహ ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి, సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,** బూర్గంపాడు మండల తాసిల్దార్ కార్యాలయం నందు అర్హులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం. ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ లపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచుల సమక్షంలో అర్హులకు షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు బూర్గంపాడు తాసిల్దార్ తిరుమల చారి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఉన్న ఆరు గ్యారెంటీ లపై ఎలాంటి అపోహాలుకు తావివ్వకూడదని సూచించారు..మహిళలందరినీ మహాలక్ష్మిలుగా గౌరవించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఆరు గ్యారెంటీనా దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుల వేస్తోందని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రజల పొందాల్సిన హక్కులను మన నియోజకవర్గంలోని ప్రజలకు నూరు శాతం అందేలా చూస్తానని తెలియజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని ఆరోగ్య సమస్యలపై కూడా స్పందించి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారు నా దృష్టికి మీ సమస్యను తీసుకురండి నేను మీకు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిస్థాయి సహకారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని మన నియోజకవర్గంలో ఆ నిధుల తో ప్రతీ గ్రామాన ఉన్న అవసరాలకు అనుగుణంగా స్కూల్ బిల్డింగులు, అంగన్వాడి కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు బస్టాప్ లు, ఇంకా ఏమైనా ముఖ్యమైన అవసరాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని.. ఈ నిధుల ద్వారా నా దృష్టికి వచ్చిన సమస్యల్లోని తీవ్రత కోణాన్ని బట్టి ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళదామని ప్రజల ఉపయోగపడే ముఖ్య అవసరాలు నాకు తెలియ పర్చుటకు మీ అందరి సహకారం కూడా ఉండాలని నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే కోరారు..మన రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాట్ల తర్వాత మొదటి ఆర్థిక సమావేశాలు పూర్తయ్యాక.. కొత్తగా పెళ్లయిన జంటలకు ప్రజా పాలనలో భాగంగా ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచులు, బూర్గంపాడు ఎమ్మార్వో , ఎంపీడీవో , బూర్గంపాడు ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొల్లాపూర్ ఏ డీ ఈ చంద్రశేఖర్**

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** నేడు కొల్లాపూర్ తాలుకా పరిధిలోని కొన్ని మండలాలకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు గురువారం కొల్లాపూర్ తాలూకా ఏ డి ఈ చంద్రశేఖర్ తెలిపారు అనంతరం 220 కే వి సింగోటం సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు ఉన్నందున ఈరోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, కావున కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల ప్రజలు,సహకరించగలరని విజ్ఞప్తి చేశారు

# తెలంగాణ ఉద్యమకారుడు జెల్లా శంకర్ కు ఘన నివాళి

- తెలంగాణ ఉద్యమకారుడు జెల్లా శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 11:** చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పూర్వ ఏబీవీపీ విద్యార్థి నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జెల్లా శంకర్ అనారోగ్యంతో బుధవారం రాత్రి హఠాన్మరణం చెందారు. పట్టణ కేంద్రానికి చెందిన పలువురు నాయకులు యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ ,దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ వారి పార్థివదేహానికి పూలమాలవేసి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జెల్లా శంకర్ హఠాన్మరణం చాలా బాధాకరమని తెలంగాణ ఉద్యమకారులు విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో జెల్లా శంకర్ క్రియాశీల పాత్ర పోషించారని గుర్తు చేశారు. తమ సహచర ఉద్యమకారుడు శంకర్ మృతి చెందటం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు జెల్లా శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి ,బోరెం ప్రకాశ్ రెడ్డి, బోయ లింగస్వామి, బోయరాజు, ఎస్ .కె మున్న, ఆంజనేయ చారి, సతీష్ రెడ్డి, నరేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకుల క్యాలెండర్ ఆవిష్కరణ

- కుటుంబ సంక్షేమ నిధి సభ్యులకు బాండ్ ల పంపిణీ
- విద్యార్థుల, ఉపాధ్యాయ సంక్షేమమే ప్రాధాన్యం..



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 11:** చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల,కళాశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమమును పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ ,టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా కోశాధికారి కోమటి రామకృష్ణ ల చేతుల మీదుగా గురువారం పాఠశాల ఆవరణలో క్యాలెండర్ను ఆవిష్కరించారు.

**విద్యార్థుల,ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రాధాన్యం..**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమ కొరకు టి ఎస్ యు టి ఎఫ్ ఎల్లప్పుడూ పాటుపడుతుందని వక్తలు ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాదికారి కోమటి రామకృష్ణ పునరుద్ఘాటించారు.... తదుపరి క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కుటుంబ సంక్షేమ నిధి సభ్యులకు బాండ్లను ప్రిన్సిపల్ బాలకృష్ణ చేతుల మీదుగా జంగయ్య,రామకృష్ణ స్వీకరించారు. టిఎస్ యుటిఎఫ్ సభ్యునిగా చేరిన ఉద్యోగి తన సర్వీసు కాలంలో మరణించినట్లయితే ఆరు లక్షలకు పైగా రూపాయలు ఉద్యోగి కుటుంబ నామినికి అందజేయబడుతుందని తెలియజేశారు,ఇట్టి అవకాశాన్ని ఉపాధ్యాయులందరూ ఉపయోగించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకుల ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి జంగయ్య సూచించారు.ఇట్టి కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి నరేష్,పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నలంద డిగ్రీలో సంక్రాంతి సంబరాలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 11:** సమాజం ఎంత కంప్యూటరీకరణ చెందినా కూడా వన్నె తగ్గని తెలుగు సంప్రదాయంరంగవల్లులని(ముగ్గులు) నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్ అన్నారు.గురువారం నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.

విద్యార్థులు తమ కళలను, ప్రతిభాపాటవాలను వ్యక్తం చేసే అరుదైన పండుగ సంక్రాంతి అని అన్నారు. విద్యార్థులు కళాశాల ఆవరణలో రంగురంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు.

ఈ కార్యక్రమంలో %చీూ% ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు నాగలక్ష్మి, కల్యాణి, మాధురి, శ్రీదేవి, అంజయ్య, శీనప్ప, మహేశ్, చంద్రశేఖర్, శివప్రసాద్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవిచే ఐలు సావనీర్ ఆవిష్కరణ



**సి.కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 11:** ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో "రాజ్యాంగం ప్రజలు" అనే అంశంపై గురువారం చౌటుప్పల్ కోర్టులో జాతీయ సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తీసిన సావనీర్ ను చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక వసతులు కల్పించిందని ప్రజలందరూ కట్టుబడి ఉండాలని వారు అన్నారు. అనంతరం ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు సేవ్ కాన్స్టిట్యూషన్ సేవ్ డెమోక్రసీ అనే నినాదాన్ని తీసుకొని ముందుకు పోతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్, రాపోలువేణు, పి మహిపాల్ రెడ్డి,జెల్లా రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 11:** మంథని మండలం కూచిరాజుపల్లిలోని మైనార్టీ గురుకుల కళాశాలలో గురువారం మంథని ఎస్ఐ రాణి వర్మ విద్యార్థినిలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే చెప్పవద్దని, అలాగే ఇలాంటి విషయాల్లో తల్లిదండ్రులను, ప్రజలను సైతం అప్రమత్తం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ పోస్టర్ అవిస్కరణ



**సీకే న్యూస్ ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం ప్రతినిధి జనవరి 11:** ములుగు జిల్లా ఎటూరునాగారం సూర్య షాటేఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో లో స్థానిక ఎటూరునాగారం మండలం లోని ఆదివాసీ భవన్ లో 6 వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ 2024 నీర్వహేంచడం జరుగుతుంది అని 11.1.2024 రోజున ఐటీడీఏ లో ప్రాజెక్ట్ అధికారి అంకిత్ గారి చేతులతో రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ పోస్టర్ అవేస్కరణ చేయడం జరిగింది, టోర్నమెంట్ చీఫ్ గా మాస్టర్ పాయం సురేష్ తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ కోచ్ గారి ఆధ్వర్యంలో లో టోర్నమెంట్ నీర్వహణ చేయడం జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాలో ఉన్న కరాటే క్రీడాకారులు, కరాటే మాస్టర్లు హాజరుతారు, బాలుర, బాలికల విభాగం, సుబజూనియర్, జూనియర్, సీనియర్ విభాగలలో, వెయిట్ కీటగిరి లో పోటీ పాడుతారు, గెలుపొందిన క్రీడాకారులుకు, బ్రోనజీ, సిల్వర్, గోల్డ్ మెడల్స్ ప్రధానం చేస్తారు, పోస్టర్ అవేస్కరణ కార్యక్రమం లో ఐటీడీఏ.ఏపిఓ వాసంతరావు,ఏఓందయానంధాస్వామి, మేనేజర్ శ్రీనివాస్, %ంశీ% రాజకుమార్, పేసా కోర్డినేటర్ కొమరం ప్రభాకర్ ఆదివాసీ సంఘ నాయకులు, పోడెం రత్నా%శీ%, పోడెం కృష్ణప్రసాద్ దాట్ల నాగేశ్వరెరావు పోడెం బాబు, కొప్పుల రవి మాస్టర్స్ చందా హన్మానంతర్రావు, గొంది హన్మంతు, మహేష్,మొగిలి, సంతోష్ పాల్గొన్నారు.

కృతజ్ఞతలు సూర్య కరాటే అకాడమీ కార్యదర్శి ఈర్ప బాలాజీ

# మండల స్థాయి క్రికెట్ ఫైనల్ విజేత లింగరాజు పల్లి గ్రామం టీం.

- సెకండ్ విజేత పహిల్వాన్ పురం. గ్రామం టీం.
- విజేతలకు షీల్డ్ మనీ బహుకరించిన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సొంత నిధులతో నిర్వహించినారు.

ఫైనల్ మ్యాచ్లో లింగరాజుపల్లి మరియు పైల్వాన్పురం రెండు టీములు ఉత్కంఠం పోరు నిర్వహించగా లింగరాజు పల్లి గ్రామం టీము ఫైనల్ లో విజయం సాధించింది ఆ టీముకు అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి 15,116 రూపాయలు నగదు మరి షీల్డ్ బహుకరించి ప్రత్యేక అభినందనలు తెలిపినారు .

ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా సొంత నిధుల తోటి మీ అభిమానం తోటి ఈ క్రికెట్ మండల స్థాయిలో నిర్వహిస్తానని విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొని ఉత్సాహం కనబరిచి షీల్డ్ గెలుపొందాలని క్రికెట్ టీమ్ లో పాల్గొన్న ప్రతి టీముని ఆదరించాలని అన్నారు.

ఇందులో పాల్గొన్న టీముల సభ్యుల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆటలలో ఆడడమే పెద్ద గొప్పతనం గెలుపు ఓటములు అవి సహజం జరిగేవే అని అన్నారు మరియు సెకండ్ స్థానంలో నిలిచిన పైల్వాన్ పురం టీంకు 10016 రూపాయలు నగదు షీల్డ్ బహుకరించినారు. మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు.

# యువతకు ఆదర్శం వివేకానందుడు

## నేడు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



స్వామి వివేకానందగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన షామీ బిబేకానందో(బెంగాలీలో) ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడు వేదాంత యోగ తత్త్వ శాస్త్రాల్లో సమాజం మీద అత్యంత ప్రభావం చూపిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. దేవునిపై నమ్మకం లేనివాడు కాదు ఆత్మవిశ్వాసం లేనివాడే నా దృష్టిలో అసలైన నాస్తికుడని మనిషిలో జాగురూకమై ఉన్న శక్తిని వెలికితీసిన శక్తిశాలి. పదిమంది యువకుల్ని నాకివ్వండి. ఈ దేశ స్వరూపాన్నే మార్చేస్తానని దేశాభివృద్ధికి ప్రజలను సంసిద్ధం చేసిన ధీశాలి. ప్రతి మనిషికీ వ్యక్తిత్వం ఉన్నట్లే ప్రతి దేశానికీ జాతికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. దాన్ని పరిరక్షించుకోవాలి. అలా చేయనినాడు ఆ జాతి నశించిపోతుందని ప్రజల గుండెల్లో దేశ భక్తిని నింపిన మహనీయుడు.

### జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆ యోగీశ్వరుడి గురించి కొన్ని విషయాలు స్మరించుకుందాం..

ఏ పనీ అల్పమైనది కాదు. ఇష్టమైన పని లభిస్తే పరమ మూరు?డు కూడా చేయగలడు. అన్ని పనులనూ తనకిష్టంగా మలచుకొనేవాడే తెలివైనవాడు." అంటూ ప్రజలను కార్యోన్ముఖులను చేసిన వివేకానందుడి ప్రతి మాటా ప్రతి పలుకూ ప్రతి అక్షరం శిఖర సమానమే.ఈ భూమ్మీద తాను బ్రతికింది ముప్పై తొమ్మిదేళ్లు మాత్రమే అయిన వెయ్యేళ్లకు సరిపడా ఖ్యాతిని ఆర్జించిన మహనీయుడు. వివేకానందుడు బ్రిటిష్ పరిపాలనలోని భారతదేశం లో ఒక ఉన్నత కుటుంబంలో జన్మించాడు.చిన్నప్పటి నుంచే రోజూ ధ్యానం చేసేవాడు.చాలా ఉల్లాసంగా ఉండేవాడు.సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను కనబరచడమే కాకుండా వాళ్ళు ఏదడిగినా లేదనకుండా ఇచ్చేవాడు. చిన్నప్పటి నుంచే అతనికి నిస్వార్థ గుణం ఔదార్య గుణాలు అలవడ్డాయి. ఆటల్లో చదువులో ముందుండే వివేకానందుడు ఏకసంథాగ్రాహి. పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు.అతని జ్ఞాపకశక్తి అమోఘమైనది. 1880 వరకు మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడై కళాశాలలో చేరిన తర్వాత అతని జ్ఞాన తృష్ణ ఇంకా అధికమైంది.దైవం గురించి తెలుసుకోవాలని ఎంతో ఆసక్తితో ఉండేవాడు. చరిత్ర, సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని కూడా ఔపోసన పట్టాడు. అలా చదువులో ముందుకెళుతున్న కొద్దీ అతని మదిలో అనుమానాలు సందేహాలు అస్పష్టత ఎక్కువ కాసాగాయి. మూఢ నమ్మకాలన్నింటినీ విడిచిపెట్టినప్పటికీ సత్యాన్ని మాత్రం కనుగొనలేకపోయాడు. వివేకానందుడు తనకు వచ్చిన సందేహాలన్నీ వాదనలలో ఆరితేరిన అనేక మంది పండితుల ముందు వెలిబుచ్చాడు.కానీ వారి వాదనలేవీ వివేకానందున్ని సంతృప్తిపరచలేదు. వారు ఆలోచిస్తున్న మార్గం కూడా వివేకానందుడికి నచ్చలేదు.రామకృష్ణ పరమహంస కాళికాదేవికి గొప్ప భక్తుడు. అతను భగవంతుని కనుగొని ఉన్నాడని జనాలు చెప్పుకుంటుండగా వివేకానందుడు విన్నాడు. ఒకసారి తన మిత్రులతో కలిసి రామకృష్ణ పరమహంసను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామకృష్ణ పరమహంస తన శిష్యులతోపాటు కూర్చుని ఉన్నారు. ఎవరైనా పండితులు ఆయన దగ్గరకు వెళితే వారు ఆయనకు శిష్యులు కావలసిందే.వివేకానందుడి గొప్పతనాన్ని తెలుసుకోవడానికి రామకృష్ణులవారికి ఎంతో సమయం పట్టలేదు. కాళికా దేవి అతనిని మార్గనిర్దేశం చేసింది. కానీ నరేంద్రుడు మాత్రం ఆయనను పరీక్షించేవరకూ గురువుగా నిర్ణయించుకోకూడదనుకున్నాడు.ఒక నెల రోజుల తర్వాత వివేకానందుడు ఒక్కడే దక్షిణేశ్వర్ కు వెళ్ళాడు.రామకృష్ణులవారు మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నారు.నరేంద్రుని చూడగానే అతను చాలా సంతోషించారు. మంచం మీద కూర్చోమని అలాగే ధ్యానంలోకి వెళ్ళి తన కాలును వివేకానందుడి ఒడిలో ఉంచారు.మరుక్షణం వివేకానందుడికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అతనికేదో అయిపోతున్నట్లుగా అనిపించసాగింది. నన్నేమి చేస్తున్నావు? నా తల్లిదండ్రులు ఇంకా బతికే ఉన్నారు.నేను మళ్ళీ వారి దగ్గరకు వెళ్ళాలని అని అరిచాడు. రామకృష్ణుల వారు చిరునవ్వు నవ్వుతూ ఈరోజుకిది చాలు అని చెప్పి తన కాలును వెనక్కి తీసేసుకున్నారు.వివేకానందుడు మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు. రోజులు గడిచేకొద్దీ ఒకరి పట్ల మరొకరు ఆకర్షితులయ్యారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు.విగ్రహారాధన చేసేవారిని నరేంద్రుడు బాగా విమర్శించేవాడు. అద్వైతాన్ని కూడా వ్యతిరేకించాడు. అలౌకిక అనుభవాల మీద అంతగా నమ్మకం లేదు. కానీ ఎప్పటికప్పుడు రామకృష్ణులవారు వివేకానందున్ని సరైన మార్గంలోకి తీసుకువచ్చేవాడు. వివేకానందుడు పాశ్చాత్య దేశాలకు వెళ్ళి అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువల్ని వారికి వివరించడం తన ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నాడు.తరువాత స్వదేశానికి తిరిగి వచ్చి నిదురపోతున్న భారతజాతిని మేల్కొలపాలని అనుకున్నాడు. అతని ప్రయాణానికి ఖర్చుల నిమిత్తం దేశం నలుమూలల నుంచీ విరాళాలు వచ్చాయి. కానీ అతను మాత్రం తన ప్రయాణానికి ఎంత కావాలో అంతే స్వీకరించాడు. మిగిలిన ధనాన్ని దాతలకు తిరిగి ఇచ్చివేశాడు. తరువాత షికాగో నగరానికి చేరుకుని సర్వమత సమ్మేళనాన్ని గురించి వాకబు చేశాడు. అప్పటికి ఆ సదస్సుకు మూడు నెలల వ్యవధి ఉంది. షికాగో నగరం చాలా ఖరీదయిన నగరం కావడంతో స్వామీజీ బోస్టన్ నగరానికి వెళ్ళాడు.దారి మధ్యలో ఒక మహిళ స్వామికి పరిచయం అయింది. ఆయనతో కొద్ది సేపు మాట్లాడగానే ఆమెకు అతని గొప్పతనమేమిటో అర్థం అయింది.అతను సామాన్యుడు కాదని తెలిసి కొద్ది రోజులు ఆమె ఇంటిలో బస చేయమని కోరింది. స్వామీజీ అందుకు అంగీకరించాడు. నెమ్మదిగా బోస్టన్ నగరంలోని చాలామంది పండితులు అతనికి మిత్రులయ్యారు. వారిలో ఒకరు జాన్ హెన్రీ రైట్.అతడు హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో గ్రీకు విభాగంలో ఆచార్యుడు.

### వివేకానందుడి ప్రసంగాలకు ఆంగ్ల ప్రజల నీరాజనాలు

సదస్సు 1893 సెప్టెంబర్ 11న ప్రారంభమైంది. దేశవిదేశాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రతినిధులు అక్కడ చేరారు.వివేకానందుడు వారందరిలోకెల్లా చిన్నవాడు. అందరు సభ్యుల దగ్గరా ఉన్నట్లు అతను దగ్గర ముందుగా తయారు చేసిన ఉపన్యాసం లేదు.

స్వామి వివేకానంద పేరు చెప్పగానే ముందుగా గుర్తుకు వచ్చేది 125 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత మహాసభ.ఈ సభలో ఆంగ్లంలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం. ఉపన్యసించడానికి ముందు గురువైన రామకృష్ణులవారినీ మనస్ఫూర్తిగా ప్రార్థించాడు. స్వామి వివేకానంద గొప్ప ఉపన్యాసకుడు. ఆయన ప్రసంగం ఎంతటివారినైన కట్టిపడేసేది. స్వామిని ఆ రోజులలో 'లైట్నింగ్ ఆరేటర్' అని పిలిచేవారు. 1893 సెప్టెంబరు లో అమెరికాలోని చికాగోలో జరిగిన మహాసభల్లో అయన చేసిన ప్రసంగం ఈ రోజుకూ ప్రపంచ దేశాలంతట ప్రతి ధ్వనిస్తుంది. అమెరికా దేశపు ప్రియ సహోదరులారా! అని స్వామీజీ అనగానే సభ మూడు నిమిషాలపాటు చప్పట్లతో దద్దరిల్లింది.శబ్దం ఆగిన తరువాత తన ప్రసంగాన్ని ఆరంభించాడు.అక్కడున్న ప్రతీ ప్రతినిధి స్వామీజీ ప్రసంగాన్ని ప్రశంసించారు.వార్తాపత్రికలు అతను వ్యాసాన్ని ప్రముఖంగా ప్రచురించాయి.అక్కడి ప్రజలకు అతను ఆరాధ్యుడయ్యాడు. అతను మాట్లాడడానికి లేచాడంటే చాలు చెవులు చిల్లులుపడే శబ్దంతో చప్పట్లు దద్దరిల్లేవి. ఆంగ్ల భాషలో ఆయన చేసిన ప్రసంగానికి అమెరికా ప్రజానీకం నీరాజనాలు పట్టింది. కొన్ని సంస్థలు సభ జరుగుతున్నపుడు మధ్యలోనే తమ సంస్థకు ఆహ్వానించేవి.అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. ఎక్కడికి వెళ్ళినా స్వామీజీ తన ప్రసంగంలో భారతదేశపు విలువల్ని చాలా సేపు వివరించేవాడు. నాలుగు సంవత్సరాల పాటు విదేశీ పర్యటన తరువాత స్వామీజీ తిరిగి భారతదేశానికి విచ్చేశాడు.తిరిగి వచ్చేసరికి ఆయన కీర్తి దశదిశలా వ్యాపించిపోయింది. జనవరి 15 1897లో కొలంబోలో దిగగానే ఆయనకి చక్రవర్తికి లభించినంత స్వాగతం లభించింది. మద్రాసుకు చేరుకొనేటప్పటికి అతను అభిమానులు రథం మీద లాగుతూ ఊరేగించారు.

### స్వామి వాగ్ధాటికి ప్రపంచమే దాసోహం

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు... కెరటం నాకు ఆదర్శం.. లేచి పడుతున్నందుకు కాదు..పడినా లేస్తున్నందుకు అంటూ స్వామి వివేకానందుడు యువతలో ఉత్తేజాన్ని లక్ష్యాన్ని సాధించే ఆత్మస్థైర్యాన్ని నింపారు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా ఇంగ్లాండులలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు.పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. అత్యున్నత లక్ష్యానికి జీవితాన్నంతా దార పోయమని సందేశాన్ని ఇచ్చిన సంస్కరణవాది. విశ్వమానవుడు..వివేకానందుడు. దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం. భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటిచెప్పిన మహోన్నత మూర్తి యువతకు మార్గ నిర్దేశకుడు అయిన వివేకానందుడు తన ప్రసంగాలతో యువతను తట్టిలేపిన మహోన్నత వ్యక్తి. యువతకు స్ఫూర్తి ప్రదాత చికాగో ప్రసంగం ద్వారా భారతదేశం యొక్క ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసి తన బోధనల ద్వారా ఎంతో మంది యువతలో స్ఫూర్తిని నింపి వారికి ఆదర్శంగా నిలిచిడు శ్రీ స్వామి వివేకానంద.

### మౌనంగా నిష్క్రమించిన మహా యోగి

ఎక్కడికి వెళ్ళినా తమ గురువు చెప్పిన సందేశాన్ని వ్యాప్తి చేశాడు. ఆయన దగ్గరకు మార్గదర్శకత్వం కోసం వచ్చేవారికి ఆధ్యాత్మిక విలువల యొక్క ప్రాధాన్యాన్ని బోధించేవాడు.అదే స్ఫూర్తితో లక్ష్యంతో 1897 లో రామకృష్ణ మఠం స్థాపించాడు.తరువాత గంగానది ఒడ్డున గల బేలూర్ వద్ద స్థలాన్ని కొని మఠం కోసం భవనాల్ని నిర్మించాడు. తరవాత ఈ మఠం శాఖోపశాఖలుగా విస్తరించింది.అవిశ్రాంతంగా పని చేయడం వలన స్వామి ఆరోగ్యం దెబ్బతిన్నది.రానూ రానూ అంతర్ముఖుడయ్యాడు. శరీరమైతే బలహీనంగా తయారయ్యింది కానీ అతను ఆత్మ మనసు మాత్రం చాలా చురుగ్గా ఉండేవి. 1902 జూలై 4 న యథావిధిగా రోజూవారీ కార్యక్రమాలు నిర్వర్తించుకున్నాడు.శిష్యులకు బోధనలు చేశాడు.భోంచేసిన తరువాత కొంచెంసేపు విశ్రాంతి తీసుకున్నాడు.కొద్ది సేపటి తరువాత అతనికి చిన్న వణుకు లాంటిదేదో కలిగింది. తనను చూడడానికి వచ్చిన వారితోనూ శిష్యులతోనూ చాలా ఉల్లాసంగా నవ్విస్తూ గడిపాడు.రాత్రి తొమ్మిది గంటల సమయంలో అతను అలసిపోయినట్లుగా కనిపించాడు.చేతులలో సన్నగా వణుకు ప్రారంభమైంది. చిన్నగా అరిచి లేచి కూర్చున్నాడు.దీర్ఘంగా శ్వాస పీల్చి నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు.స్వామీజీ తరువాత ఆయన బాధ్యతలను స్వామి అశోకానంద స్వామి విరాజానంద స్వామి పరమానంద ఆలసింగ పెరుమాల్ స్వామి అభయానంద సోదరి నివేదిత స్వామి సదానందలు నిర్వర్తించారు.సంకల్పనశక్తి తక్కిన శక్తులన్నిటికన్నా బలవత్తరమైనది. అది సాక్షాత్తు భగవంతుని వద్ద నుండి వచ్చేది కాబట్టి దాని ముందు తక్కినదంతా వీగిపోవలసిందే.నిర్మలం బలిష్ఠం అయిన సంకల్పం సర్వ శక్తివంతమైనవనే స్వామీజీ మాటలని గుండెలనిండా నింపుకుని దేశాభివృద్ధికి స్వామీజీ అడుగుజాడల్లో నడుద్దాం.....

జై హింద్.....




# ఉద్యోగుల సమస్యలు సకాలంలో పరిష్కరించాలి.

• డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11, జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ నందు డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ కు సంబందించిన సంక్షేమ అదికారులు, పి.ఓ.ఏ లు మరియు ఆయా డిపార్ట్మెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించబడినది.ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు ప్రక్రియలో సంబందిత సమస్యల పారిష్కరించడంలో అలాగే, అర్హత గల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీల అమలుకు పాటించవలసిన నియమ నిబందనలు తెలియజేస్తు నిర్ణీత కాలవ్యవదిలో ఉద్యోగులకు సంబందించిన టైమ్ బాండ్ మరియు క్యాడర్ స్కేమ్ ప్రమోషన్ పాలసీలు, ట్రాన్సవర్ల పద్ధతులు గురించి సమీక్షించి పై ఆక్టివిటీల్లో సమర్దవంతంగా, నిర్వాహణ కై మరియు ఉద్యోగుల ఇతర సమస్యల సత్వర పారిష్కరనికై తగు సూచనలు చేస్తు ఉద్యోగుల పదవి విరమణ బెనిఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్., పెన్షన్, గ్రాట్యుటీ, ఎఫ్.బి.ఐ.ఎస్, హెచ్.బి.ఏల్.ఐ.ఆర్.ఎస్. క్లైమ్స్ కొరకు సంబందిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలని తెలియచేసారు.ఈ సమావేశంలో... సీనియర్ పిఓలు ఎస్. శ్రీనివాస్, మదర్ , ఆదినార్ , నరేష్ , మరియు వీరభద్రం, మధు, ఎం. నర్సింహ రావు, గురు ప్రసాద్ ఇతర మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి.ఉత్సవాలు పోలంపల్లి లో




సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 11 :చేగుంట మండల్ పొలంపల్లిప్రాథమిక పాఠశాల ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి ఉత్సాహాన్ని పంచుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. రైతులు పంటపొలాలలో నాటు వేసి పంటలు బాగా పండాలని పూర్వం నుండి ఈ పండుగ జరుపుకుంటున్నారని తెలియజేశారు. గ్రామాలలో చిన్నపిల్లలు బొమ్మరిల్లు కట్టి ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దుకుంటారని పేర్కొన్నారు. గాలిపటాలు కూడా ఎగురవేసి పిల్లలు సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకుంటారని తెలియజేశారు.

ఈ పండుగ సందర్భంగా గంగిరెద్దులవారు మరియు హరిదాసు కీర్తనలు గ్రామాలలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచేలా ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా పిల్లలు గాలిపటాలు ఎగిరేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సుమలత మరియు భాగ్యమ్మ పాల్గొన్నారు.

# దేశం కోసం స్వాతంత్ర్య పోరాటం చేసిన వీరులలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం....





జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు...

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11 :దేశం కోసం స్వాతంత్ర్య పోరాటం చేసిన వీరులలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు అన్నారు.గురువారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డె ఓబన్న 217 వ జయంతి సందర్భముగా వారి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్య మాన్య, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్,సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, కుల సంఘ నాయకులు, వడ్డెర జిల్లా అధ్యక్షులు బొంత సుధాకర్,గౌరవ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, నాయకులు గండికోట హరికృష్ణ, సూర శ్రీను,కోడిదెల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్లో సంక్రాంతి పొంగల్ సంబరాలు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (సి కే న్యూస్ ) వాసవి క్లబ్ , వాసవి వనిత క్లబ్ షాద్నగర్ వారి ఆధ్వర్యంలో ఈరోజు సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన రంగవల్లుల కార్యక్రమం స్థానిక కాకతీయ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పిల్లలకు ముగ్గుల పోటీ నిర్వహించి వాటిలో బెస్ట్ రంగవల్లులకు మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పాస్ట్ ప్రెసిడెంట్ పెన్యాల సరస్వతి కొండ రమాదేవి లక్ష్మయ్య గీతా ,వరలక్ష్మి ,రత్న మరియు కాకతీయ స్కూల్ డైరెక్టర్ వంశీకృష్ణ జోనల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు ప్రిన్సిపాల్ సుభాష్ రెడ్డి మరియు టీచర్లు విద్యార్థులు పేరెంట్స్ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ వాసవి వనిత క్లబ్ షాద్నగర్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. కొండ రమాదేవి అధ్యక్షురాలు నాలం సంగీత కార్యదర్శి పి స్వప్న కోశాధికారి.

# మన సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు బొమ్మల కొలువు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడినది. ఈ వేడుకల సందర్భంగా ఇల్లందు క్లబ్ ఆవరణ పచ్చని తోరణాలతో, ఆకర్షణీయమైన రంగవల్లులతో, విద్యుత్ దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపింప చేసింది. ముఖ్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అష్ట దశ శక్తి పీఠాలు ఎంతో భక్తి పారవర్శ్యమ్ కలిగించాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమనికి గౌరవ అతిథులుగా పాల్గొన్న హరిణి సత్యనారాయణ మరియు జి సునీత వేంకటేశ్వర రెడ్డి , మణుగూరు ఏరియా సేవ అద్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ ముందుగా దేవతా ప్రతిమలకు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ఈ వేడుకకు విచ్చేసిన మహిళలను ఉద్దేశించి దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ మన దేశ సాంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి. మా మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సబ్యులు ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా బొమ్మల కొలువును ఎంతో చక్కగా తీర్చిదిద్దడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఇల్లందు లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సొంత పనులను సైతం పక్కన పెట్టి ఎంతో శ్రద్ధాసక్తులతో, భక్తి భావంతో ఈ బొమ్మల కొలువును కళాత్మకంగా, నయనానందకరంగా తీర్చిదిద్దారు.

అనంతరం గౌరవ అతిధిగా పాల్గొన్న హరిణి సత్యనారాయణ మరియు జి సునీత వేంకటేశ్వర రెడ్డి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ.. ముఖ్యంగా దేశంలోనే ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్న బొమ్మల కొలువు లాంటి వేడుకలను, అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలను ఆచరిస్తూ వాటిని ముందు తరాల వారికి పరిచయం చేయడంలో మహిళలలే ముఖ్య భూమిక పోషిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ బొమ్మల కొలువును ఎంతో అద్భుతంగా ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా దేవత మూర్తుల ప్రతిమలతో ఏర్పాటు చేసిన అష్ట దశ శక్తి పీఠాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ప్రత్యేక శ్రద్ధతో ఎంతో శ్రమతో కనుల పండుగగా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులను ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తూ మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. చివరిగా ఈ వేడుకలో భాగంగా నిర్వహించబడిన ముగ్గుల పోటీలు విజేతలైన మహిళలకు అలాగే చక్కటి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన మహిళలకు, యువతులకు జ్ఞాపికలు అందజేశారు.



అనంతరం ఈ బొమ్మల కొలువు వేడుకకు విశిష్ఠ అతిథిగా పాల్గొన్న మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... మనం ఏ ప్రాంతంలో వున్నా, మన జీవితాలు ఎంత బిజీగా గడుపుతున్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం మన అందరి నైతిక భాద్యత. ఈ బాధ్యత నిర్వాహణలో మహిళలు ఎల్లప్పుడు ముందుంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా చురుగ్గా పాల్గొంటూ మన సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు మధురవాణి పాలెం రాజు , యెల్లందు ఏరియా సేవ అధ్యక్షురాలు నిమ్మి జాన్ ఆనంద్ , ఇల్లందు లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ దుర్గం సుమ రామచందర్ , కమిటీ సభ్యులు బి. కవిత శ్రీనివాసాచారి , కార్పొరేట్ లేడీస్ క్లబ్ సెక్రటరీ అంజలి , రుద్రంపూర్ లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి సునిత , ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి , డి స్వర్ణ శ్రీనివాస్, డి ప్యాని వెంకటేశ్వర్లు , అరుణ రాజేంద్రప్రసాద్, జి లక్ష్మీ కిషన రామ్ , శోభారాజిరెడ్డి , సరిత శ్రీనివాస్ పాపారావు మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా ఏరియా ఇంజినీర్ ఎం. నర్సీ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య , పీఓ పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్ , పిఓ-ఎంఎన్ జికెసీ శ్రీ శ్రీనివాసచారి , ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు , ఇతర ఉన్నత అధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేయడం హర్షనీయం.....శనిగరం శ్రీనివాస్



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11: ఆలేరు పట్టణ కేంద్రంలోని గడపగడపకు శ్రీరాముని అక్షింతలు పంపిణీ గురువారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు శనిగరం శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్యలో లోకాభిరాముని మందిరం నిర్మాణం చేయడం హిందువులందరికీ సంతోషిదాయకమని అన్నారు.ఈ నెల 22న అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలందరూ తిలకించాలని ఆయన కోరారు.ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమంలో శనిగరం కవిత, అయితి వెంకటేష్, పసునూరి వీరేశం,సత్యం పంతులు,బజ్జూరి రవి,సదానందం,చొల్లేటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కు పెద్దపీఠ...... ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11 :యూత్ కాంగ్రెస్ కు పెద్ద పీఠ వేసి అన్ని రకాలుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు.తన గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఎంతో శ్రమించారని మంచి రాజకీయ భవిష్యత్తు వారికి వుంటుందని చెప్పారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీర్ల అయిలయ్య ను నేడు ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులు వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి.... బండి రాజుల శంకర్






సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 11 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రోజున వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని విద్య బ్యాసం చేయాలని తెలిపారు. విద్యార్థులకు యువకులకు స్వామి వివేకానంద ఆదర్శమని వివేకానంద మాటలను ఆచరించిన వారు తప్పనిసరి జీవితంలో తాము అనుకున్నది సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేష్, బొడ్డు రమేష్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, గుండు లలిత, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైల బోయిన పావని, ఆత్మకూరి దీపిక, ఎనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

